నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలోని పలు పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎస్. రాయవరం తదితర గ్రామాల్లో పాఠశాలలకు వైద్య సిబ్బంది వెళ్లి నులిపురుగుల నివారణ మాత్రలను వేయించడం జరిగింది. దీనివల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనమని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి టి. నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది ప్రసాద్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం రక్షణ యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పరవాడ : అనకాపల్లి జిల్లాలోని వివిధ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రత కల్పించాలని కోరుతూ ఈ నెల 16న పాయకరావుపేట నుంచి ప్రారంభమైన బైక్ యాత్ర 20వ తేదీన అచ్యుతాపురం చేరుకుంటుందని, ఈ నేపథ్యంలో అదే రోజు అచ్యుతాపురం కూడలిలో సాయంత్రం 4 గంటలకు నిర్వహించ తలపెట్టిన సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు వివి రమణ కోరారు. మంగళవారం పరవాడ తహసిల్దార్ కార్యాలయం కూడలిలో బైక్ యాత్రకు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస భద్రత లేదన్నారు. ఏ పరిశ్రమలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన, అభద్రతాభావం కార్మికుల్లో నెలకొందన్నారు. జిల్లాలో పారిశ్రామిక ప్రమాదాలు నిత్యం ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయని, ప్రమాదాలు జరిగినప్పుడల్లా ప్రజా ప్రతినిధులు హడావుడి చేయడం తప్ప కార్మికుల భద్రతపై పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో కంపెనీల కోసం వేలాది ఎకరాలు త్యాగం చేసి రైతులు నిర్వాసితులయ్యారని, పైగా స్థానికులకు ఉద్యోగాలు లేకపోగా కాలుష్యంతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. సముద్రంలో మత్య సంపద నశించి వేటలేక మత్స్యకారులు వలసలు పోతున్న పరిస్థితి నెలకొందన్నారు. పరిశ్రమలలో స్థానికులకు, నిర్వాసితులకు 75శాతం ఉద్యోగాలు కల్పించాలన్న నిబంధన ఉన్నా అవేమీ పట్టించుకోవడం లేదన్నారు. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించి, కార్మికుల రక్షణే మొదటి ప్రామాణికంగా ప్రభుత్వం, యాజమాన్యాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఈ బైక్ యాత్ర చేస్తుందని పేర్కొన్నారు. కార్మికులు, ప్రజలు నిర్వాసితులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, సిపిఎం నాయకురాలు పి.మాణిక్యం, ఎ.బంగారు రాజు, కె.సత్య తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల నందు జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీ ప్రకాష్ విద్యార్థులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : ఈ నెల 14 నుండి 16 తేదీ వరకు సీబీఎస్ఈ బోర్డు, ఏకశిలా అడ్వాన్సుడ్ లెర్నింగ్ స్కూల్, నల్గొండ నందు నిర్వహించిన క్లస్టర్ -7 ఆంధ్రా, తెలంగాణా అథ్లెటిక్స్ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు 4 %ఇ% 400 మీటర్లు రిలే పోటీల నందు అండర్ - 19 విభాగంలో ప్లస్ 1, ప్లస్ 2 (వై. జయ సత్య కుమార్, ఆదిత్యకుమార్, ఎల్.పూర్ణ శ్యామ్ నాయుడు, శాశ్వత్ ప్రేమ్, ఎం.డి సునీల్ కుమార్) ప్రథమ స్థానం లో నిలిచారు. జావలిన్ త్రో విభాగంలో ఆదిత్య కుమార్ 40.90 మీటర్లతో ప్రథమ స్థానం లో నిలిచి, బంగారు పతకాలు సాధించారు. అంతేకాకుండా అక్టోబర్ 6 నుండి 8 వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ నందు జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 5000 మీటర్ల రన్నింగ్ పోటీల నందు ఎం.డి సునీల్ కుమార్ కాంస్య పతాకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కోచ్ శ్రీ రామాంజనేయులు తదితరులు అభినందనలు తెలిపారు.

స్వయం భూ కార్యసిద్ధి గణపతి లడ్డూ రూ.20 వేలకు దక్కించుకున్న శరగడం

విశాలాంధ్ర - చోడవరం : రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం లో స్వయం భూ కార్య సిద్ధి గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం రూ.20 వేలు పలికింది. గణపతి నవరాత్రి సందర్భంగా స్థానిక అడపా స్వీట్ స్టాల్ వారు అందజేసిన సుమారు 40 కేజీల లడ్డూ భక్తులు, ప్రముఖుల సమక్షంలో వేలం నిర్వహించగా అడ్డూరు కు చెందిన శరగడం సిమ్మినాయుడు రూ.20 వేలుకు స్వామి లడ్డూ ప్రసాదం దక్కించుకున్నారు. గణపతి దీక్షా విరమణ సంధర్భంగ లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, ఆలయ చైర్మన్ ఉప్పల సతీష్, ఆలయ కార్య నిర్వహ ణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, గణపతి ఉత్సవ కమిటీ చైర్మన్ పసుమర్తి సాంబశివరావు, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు, కొడమంచలి షణ్ముఖ శర్మ (శ్రీనివాస్), సంగీస విఘ్నేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అప్పగింత

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ నుండి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 మార్గదర్శకాలను వర్చువల్ విధానం లో మంగళవారం ఉదయం ప్రారం భించారు. ఈ వర్చు వల్ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ సమా వేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శ్రీనివాస రావు, గృహ నిర్మాణ శాఖ డిఈలు, ఇఇలు, ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, గృహ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తితో కలిసి జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా గృహాల మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నమూనా తాళాలను అందజేశారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - అనకాపల్లి : విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి తో పాటు హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేశ్వరీ, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎమ్. గంగారావు, ప్రధాన కార్యదర్శి చేబోలు సూరిబాబు బీసీ కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో అధికారులు ప్రోటోకాల్ పాటించాలి

విశాలాంధ్ర - గొలుగొండ : కూటమి ప్రభుత్వంలో అధికారులు తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని ఎంపీపీ గజ్జలపు మణికుమారి జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు పేర్కొన్నారు మంగళ వారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తమకు ఇంకా అధికారం రెండు సంవత్సరాలు ఉందని అది గుర్తుంచుకొని అధికారులు అందరూ స్థానికంగా జరిగే కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఏఎల్పురం సిగ్మెంట్ 2 ఎంపిటిసి రుత్తల శివరామకృష్ణ మాట్లాడుతూ అనర్హులకి ఏఎల్పురంలో 18 మందికీ ఇళ్ల పట్టాలు ఇల్లులు మంజూరు చేశారని ఆరోపించారు దీనిపై ఏ ఎల్ పురం 3వ సెగ్మెంట్ ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్ మాట్లాడుతూ ఎంపీటీసీగా ఎంపికై ఆ సమయంలో విధులు మంజూరు స్థలాలు పంపిణీ జరిగితే ఇంతవరకు ఎందుకు ఊరుకున్నారని ప్రశ్నించారు దీంతో ఇరువురి మధ్య కొద్దిసేపు వాగ్వేదం చోటుచేసుకుంది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవిద్రాజు వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ ఎంపిటిసిలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు

పలు గ్రామాల్లో స్వచ్ఛత హి సేవ

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పలు గ్రామాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. పాయక రావుపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సాంబశివరావు, ఎంఈఓ కే.ఎన్. గాంధీ, హెచ్ఎం భవాని, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి వర్మ, పంచాయతీ కార్యదర్శి వై. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్, నియోజకవర్గ టిడిపి యూత్ అధ్యక్షులు చించలపు ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి వై. సత్యనారాయణ, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెత్తను శుద్ధి చేద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

ఎమ్మెల్యే సందరపు విజయ్ కుమార్

విశాలాంధ్ర - యలమంచిలి : ప్రతి ఇంటినుండి తడిచెత్త, పొడిచెత్తా వేరుచేసే పారిశుధ్య కార్మికులకు ఇస్తే చెత్త నుండి సంపద తీసే కేంద్రాలకు తరలించి పర్యావరణ రక్షించడంతో పాటు మున్సిపాలిటీకి ఆదాయం కూడా చేవడుతుందని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు యలమంచిలి మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛహి సేవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిర్వహించి అక్కడ మానవహారం ఏర్పాటు చేయగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కొరకు పారిశుధ్యం మెరుగుపడితే అందరూ ఆరోగ్యాలు బాగుంటాయని, మంచి అవగాహన కల్పిస్తూ చెత్త నుండి సంపద తో పాటు పర్యావరణాన్ని కూడా కాపాడే బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సంపద కేంద్రాల నిర్వహించి చెత్తను శుద్ధి చేసే వారిని, మధ్యలో వైసీపీ ప్రభుత్వం వచ్చి వాటిని మరుగున పడేయడంతో ఎక్కడ చెత్త అక్కడ నిలబడి తరచూ పట్టణం ముంపుకు గురువేదని, ఇప్పుడు ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను పట్టణమంతా తిరిగి ముంపు ప్రాంతాలలో డ్రైనేజీలు తవ్వకాలు, చెత్త పూడికలు తీయించడం తదితర చేయడం ద్వారా గత తుఫాన్లో ఎక్కడ పట్టణంలో నీరు నిలవ లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ విజయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, కార్యదర్శి రమణబాబు, మండల పార్టీ అధ్యక్షులు అన్నం బాబ్జి, కూటమి నాయకులు రాజన్న నారాయణ, కర్రిఝాన్సీ, గుర్రాల శేఖర్, కరణం రవి, కొట్టారు సాంబ, నరేష్, పల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలోని గున్నేంపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2023 24 సంవత్సరానికి గాను పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ఒకటి రెండు మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు అనకాపల్లి జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు స్థానిక జడ్పీటీసీ దొండా రాంబాబు తన తండ్రి గోదా వరయ్య జ్ఞాపకార్థం ప్రతిభగల విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి లు కానుకగా ఇచ్చారు కార్యక్రమం లో స్కూల్ చైర్మన్ రమణ సర్పంచ్ ముచ్చకర్ల హరిణి అప్పారావు ఎంపీటీసీ వెంకట రమణ మాజీ సర్పంచ్ కాసులమ్మ స్కూల్ అధ్యాపక సిబ్బంది తోపాటు కేపీ అగ్రహారం సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పాయకరావు పేటలో బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్, మండల అధ్యక్షులు వేముల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కువల కుమార్, గొర్రె మోసే రాజు, పిల్లి రాంబాబు, ఎం.సూరిబాబు, కే. రంగయ్య, పి నానాజీ, డి.వి. సత్యనారాయణ, ఎం. జగన్నాథం, కే. మూలస్వామి, ఎం. నరసింహమూర్తి, ఎస్.వి. శ్రీను, పచ్చికూర నాగభూషణ్, గెద్దం వెంకటేశ్వరరావు, ఎం. జగదీష్, ఎన్. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే హి సేవా

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : స్వచ్ఛ తా హి సేవా పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో పంచాయతీ భవనంలో ప్రతిజ్ఞ కార్యక్రమం మరియు మొక్కలు నాటడం జరిగింది. ఈ ఒక్క కార్య క్రమంలో, పంచాయతీ ఈవో ఎంవీఎస్ లవ రాజ్ మాట్లా డుతూ ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు మండలంలో ప్రతి సచివాలయం పరిధిలో ఏదో ఒక కార్యక్రమం మంచి కార్యక్రమం నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరుకొండ సూర్య అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ దాడి సూరి నాగేశ్వరరావు, వడ్డాది టౌన్ అధ్యక్షులు దొండ నరేష్, దొండ సన్యాసిరావు, ఏపీవో, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగులు నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : డి వార్మింగ్ డే సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగులు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. పాయకరావుపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సాంబశివ రావు, ఎంఈఓ కే.ఎన్. గాంధీ, హెచ్ఎం భవాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి : ఎంపీడీఓ అప్పలరాజు

విశాలాంధ్ర - కే కోటపాడు : విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని, ప్రతి విద్యార్థి పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా జీవించగలుగుతామని స్థానిక ఎంపీడీవో ఎస్ అప్పలరాజు అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండ్ జోల్ మాత్రలను పంపిణీ చేశారు. విద్యార్థులు భోజనానికి ముందు తర్వాత చేతులు కాళ్లు పరిశుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని పరిశుభ్రత పాటించాలని అన్నారు. నులిపురుగులు వచ్చుటకు కారణాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై స్థానిక వైద్య సిబ్బంది డెమో ద్వారా తెలిపారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధికారులు పాల్గొన్నారు. కే కోటపాడు మూడు రోడ్ల కూడలిలో విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పలరాజుతో పాటు తాసిల్దార్ రమేష్ బాబు, ఎంఈఓ 1, 2 సత్యనారాయణ, డివిడి ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

శివుడి విగ్రహం ధ్వంసం చేసిన దుండగలను శిక్షించాలి

విశాలాంధ్ర - గొలుగొండ : ఆధ్యాత్మిక కేంద్రం ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా ధార మఠం శివాలయం ప్రాంతంలో ఉన్న శివుడు విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని అలాంటి గుర్తించి కఠినంగా శిక్షించాలని శివ భక్తులు కోరుతున్నారు. మండలంలో పాత మల్లంపేట పంచాయతీ పరిధిలో గల ధారమఠం జలపాతం వద్ద ఉన్న శివుని విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారని ఆలయ పూజారి తెలిపారు. మంగళవారం ఎదవిధిగాతెల్లవారుజామున పూజలు చేసేందుకు గుడికి వెళ్లేసరికి శివుని విగ్రహం యొక్కచేతులు ,శివలింగం, గంగమ్మ తల్లిని గుర్తుతెలియని దుండగులు వేరు చేశారని పూజారి గుర్తించారు దీంతో జరిగిన విషయాన్ని దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. అయితే శివుడును ఆరాధ్య దైవంగా భావించే భక్తులు మాత్రం ఇలాంటి నీచ చర్యలకు పాల్పడిన వ్యక్తులను పోలీసులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అలాంటప్పుడే ఇతర హిందూ దేవుళ్ళను ధ్వంసం చేసే ఆలోచన మానుకుంటారని పలువురు అంటున్నారు. ఈ ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నడు జరగలేదని కానీ నేడు శివుడి విగ్రహాన్ని ధ్వంసం చేశారని పరిసర ప్రాంత ప్రజలు భక్తులు అన్నారు

ఘనంగా ప్రధాన మోడీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అనకాపల్లి : భారత ప్రధాని నరేంద్ర మోడీకి పుట్టినరోజును పురస్కరించుకొని అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరమును అనకాపల్లి పార్ల మెంటు సభ్యులు సీ.ఎం రమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేసినవారికి సీఎం రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో సీఎం రమేష్ మాట్లాడుతూ ముందుగా ప్రపంచ నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీ కి అనకాపల్లి జిల్లా ప్రజల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోడీ ప్రబలమైన నాయకత్వం కోట్లాది మందిని స్ఫూర్తి పరుస్తూ, భారత్ను కొత్త శిఖరాలకు తీసుకెళ్తోంది అన్నారు. భారతదేశం ప్రపంచ శాంతి,శ్రేయస్సు, శక్తికి కేంద్రంగా ఉంది అని శాంతియుత, సమానమైన ప్రపంచాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించడం ద్వారా, భారతదేశం మరోసారి ప్రపంచ నాయకుడి స్థానాన్ని ఆక్రమించడానికి మేము అందరం సైనికులు వలె మార్గం సుగమం చేస్తాము అని తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని బిజెపి నాయకులు ఆధ్వర్యంలో జరుగు మెడికల్ క్యాంపులు, పేదవారికి నిత్యావసర వస్తువులు ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు అందజేయడం అదేవిధంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణి వంటి కార్యక్రమలలో బీజేపీ జిల్లా, మండల కార్యకర్తలు అందరు పాల్గొంటారు అని తెలియ జేసారు. కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, టీడీపీ నాయకులు దాడి రత్నాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వర రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్, ఈర్లే శ్రీరామ్ మూర్తి బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గొలుగొండ : అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం స్థానిక ఏ ఎల్ పురం గ్రామం నందు శ్రీశ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి బ్రహ్మంగారి ఆలయం నందు స్థానిక చేతివృత్తుల వారు కార్పెంటర్స్ అధిక సంఖ్యలో పాల్గొని రంపం ఉలి సుత్తి పలు పనిముట్లను చిత్రపటం నందు ఉంచి ఘనంగా పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు వితరణ చేసిన అనంతరం వృత్తిరీత్యా ఎక్కువ వయస్సు రిచ్చా కలిగిన బర్నికల బాబురావు తామరపల్లి వరహాలు శ్రీశైలపు రాంబాబు బర్నికల అప్పారావు గొల్తి సత్యనారాయణ, నాగు, సాయి, మల్లిబాబు, కుమార్ విరికి సాలువాలు వేసి సన్మానించడం జరిగినది. అనంతరం స్థానిక శ్రీ కామాక్షి వీరబ్రహ్మేంద్ర వడ్రంగి పని వార్ల సంఘం సభ్యులకు చిరు బహుమతులను అందించడం జరిగినది. సాయంత్రం భజన కార్యక్రమాలకు ముమ్మర ఏర్పాట్లు చేసినట్లు సంఘం పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్నికుల వరహాలు, తామరపల్లి శివ, శ్రీశైలపు శివప్రసాద్, దిగుమూర్తి సతీష్, గొల్తి తాతాజీ, బర్నికుల మణికంఠ, కట్టు మల్ల శ్రీను, ఇంజరుపు ప్రసాద్, గొల్తి వాసు స్థానిక సంఘ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం అమలుపై స్థానిక గాంధీ నగర్లో గల జీవీఎంసీ హైస్కూల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూలు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పెడుతున్న మెనూ పరిశీలించారు. అదేవిధంగా కలెక్టర్ భోజన పదార్థాలను రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేసి విద్యార్థులతో టాబ్లెట్స్ వేయించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ ఉన్న స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, చిన్నపిల్లలు ఎంత మంది ఉన్నారు, గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారు వారికి అందుతున్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ముద్దాయికి 20 ఏళ్లు జైలు శిక్ష

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో ముద్దాయికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, రెండు లక్షలు జరిమానా విధిస్తూ పదవ అదనపు జిల్లా కోర్టు తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. 2021 సెప్టెంబర్ 3న అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నేషనల్ హైవేబి16 పై జేబేరి షోరూం పక్కన ఆగి ఉన్న అనుమానాస్పద మహేంద్ర జీపును తనిఖీ చేయగా 16 మూటలతో 620 కేజీలు గంజాయి ఉన్నట్లు గుర్తించి దాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేయగా అల్లూరి జిల్లా పెదబయలు గ్రామానికి చెందిన ముద్దాయి కిల్లో కృష్ణారావును 2021 అక్టోబర్ 23న అరెస్టు చేశారు. అయితే మంగళవారం10వ అదనపు జిల్లా కోర్టు, న్యాయమూర్తి శ్రీమతి నందనవనం శ్రీవిద్య ముద్దాయి కిల్లో కృష్ణారావు కు 20 సం.,లు కఠిన కారాగార శిక్ష రూ.2,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పి.పి వద్దాది వెంకట్రావు వారి వాదనలు సమర్థిస్తూ అనకాపల్లి 10వ అదనపు జిల్లా కోర్టు ఈ తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండల కేంద్రం ఎస్. రాయవరంలో వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం విశ్వబ్రాహ్మణులు వచ్చి విశ్వకర్మకు ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్కోజు ఆదిమూర్తి, విశ్వబ్రాహ్మణుల సంఘం ప్రతినిధులు పరసవేది రమణబాబు, కొవ్వాడ దేవుళ్ళు, అద్దాల ఈశ్వర్రావు, లక్కోజుఉమామహేశ్వరరావు తదితరులున్నారు.

మాకే నోటిషులు ఇస్తారా! అక్రమ చేపలు పెంపకం దార్లు బరితెగింపు

విశాలాంధ్ర - దేవరాపల్లి : మండలంలోని అక్రమ చేపలు పెంపకం దార్లు బరి తెగింపుకు,పూను కుంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కుకున్నారు. మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలోని ఇప్పటి వరకు ప్రవేటు భూములను లీజులకు తీసుకోని ఎటువంటి అనుమతులు లేకుండా వ్యర్ధాలతో అక్రమంగా చేపలు పెంపకం చేపాడుతున్న చెపల పెంపకం దార్లు ఏకాంగా ప్రభుత్వ చేరువులను సైతం లీజులకు తీసుకోని అక్రమ చేపలు పెంపకం చేపాడుతున్నారన్నారు. గ్రామాల్లో కోంతమంది బడాబాబులు గుట్టు చప్పుడు కాకుండా ప్రవేటు చేపలు చేరువులు తవ్వకాలు చేపాట్టి లీజులకు ఇచ్చేసారని,నిజానికి గ్రామాల్లో ప్రతి సంవత్సరం పంచాయతీలో పెద్దలు చేరువులను వేలంవేసి అడబ్బులతో పంచాయతీ అబివృద్ధికి ఖర్చు చేసేవారని కాని ఇప్పుడు మాత్రం ఇతర జిల్లాలకు చేందిన చేపల పెంపకం దారులు గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ చేరువులను లక్షలాది రూపాయలు లీజులు తీసుకోని వారి జేబులు నింపు కుంటున్నారని, ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు మొద్దు నిద్రలో మాకెం సంభందం లెనట్లు ఉద్యోగం చేసెస్తున్నారని తెలిపారు,ఇదిఇలా ఉండగా చేపలు చేరువుల్లో వ్యర్ధాలను వేయవద్దని పిసరింగ్ అధికారులు ఇచ్చిన నోటిషులు వారం రోజులు దాటక ముందే అక్రమ చేపలు పెంపకం దార్లు చేత్త బుట్టలో వేసి మాకే నోటిషులు ఇస్తారా! అంటు విచ్చలవిడిగా బరితెగింపుకు పూనుకోని పాడుయైన చికెన్,పశు మాంసం వ్యర్ధాలను విచ్చలవిడిగా వేస్తున్నారు. మాముళ్ళకు అలావాటు పడిన అదికారులు పట్టీ పట్టనట్టుగా వ్యహరిస్తున్నారంటు, అధికారులకు పిర్యాదు చేసిన ప్రతిసారి పీసరింగ్ అధికారులు

నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారు తప్ప పూర్తి స్థాయిలో ఆరికట్టలేకపోవడం.? ఇటువంటి చేపలు తిన్నవారికి ఖచ్చితంగా కెన్సర్ వంటి ప్రమాదకరమైన రోగాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వ చేరువుల్లో ప్రవేటు లీజులు రద్దు చేయాలని అక్రమ చేపలు పెంపకం దార్లు పై చర్యలు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేసారు.